సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 131 | మంగళవారం | 16.09.2025



## ప్రజా సమస్యలపై సత్వరం స్పందించాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా

ప్రజా సమస్యలపై అధికారులు సత్వరం స్పందించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా అదనపు కలెక్టర్లు బెన్షా లోమ్, పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా దరఖాస్తు లు స్వీకరించారు.

2




# రైతన్న సమస్యలపై రాజన్న పోరు

- స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాజీ డిప్యూటీ సీఎం పాదయాత్ర
- మద్దతు తెలిపిన ఎమ్మెల్యే పల్లా, మాజీ ఎమ్మెల్యేలు
- రఘునాథపల్లి మండలం కుర్చపల్లి నుంచి యాత్ర షురూ

**జనగామ, మన చౌరాస్తా :**

రైతు సమస్యలపై మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య పోరు మొదలుపెట్టారు. 'రైతన్న కోసం రాజన్న పాదయాత్ర' అంటూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేపడుతున్నారు. రైతులను కలుస్తూ.. వారి కష్టాలను తెలుసుకుంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ముందుకు సాగుతున్నారు. అయితే సోమవారం తాటికొండ రాజయ్య పాదయాత్రను అడ్డుకునేందుకు పోలీసులు హన్మకొండలోని స్వగృహంలో ఆయనను హౌస్ అరెస్టు చేసేందుకు యత్నించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, నన్నపునేని నరేందర్ అక్కడికి చేరుకుని రాజయ్యకు అండగా నిలిచారు. హౌస్ అరెస్టును ఛేదించుకుని మాజీ ఎమ్మెల్యేలతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం రఘునాథపల్లిలోని కుర్చపల్లి గ్రామానికి చేరుకుని అక్కడ దుర్గమాత ఆలయ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి జెండా ఊపి రాజయ్య పాదయాత్రను ప్రారంభించారు.

### రైతులతో కలిసి పోరాడుతా...



రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తాటికొండ రాజయ్య అన్నారు. పంటల సాగు, ఇబ్బందులు, సకాలంలో నిధుల విడుదల వంటి అంశాలపై రైతులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను స్థానిక ప్రజలతో చర్చించి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో పార్టీ శ్రేణులు, రైతులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజు కుర్చపల్లి, గోవర్ధనగిరి, కోమళ్ల గ్రామాల్లో కొనసాగింది.



# ప్రజా విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం

## కలెక్టర్ రిజ్వాన్ బాషా



**జనగామ, మన చౌరాస్తా :** ప్రజా విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా అదనపు కలెక్టర్లు బెన్షా లోమ్, పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా దరఖాస్తు లు స్వీకరించారు. అందులో దరఖాస్తులు కొన్ని ఇలా ఉన్నాయి. రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ కు చెందిన పానుగంటి ఆశాజ్యోతి తన దరఖాస్తు అందిస్తూ తన భర్త చనిపోయిన తర్వాత జనగామలో ఉంటున్నానని, తనకు పెద్దదిక్కు ఎవరూ లేరని, కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరు కూతుళ్లను పోషిస్తున్నానని, తనకు ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జనగామ మున్సిపాలిటీ లోని బతుకమ్మ కుంట ఎదురుగా ఉన్న దుర్గా కాలనీ లో 15 సంవత్సరములుగా ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న నేటి వరకు సిసి రోడ్లు గాని, డ్రైనేజీ కానీ లేవని, వర్షాలు వస్తే వర్షపు నీరు ఇళ్ల చుట్టూ చేరి దోమల ద్వారా రోగాలు వస్తున్నాయని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు బ్రహ్మాచారి తదితరులు విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన బొమ్మగాని రాములు తన దరఖాస్తు అందిస్తూ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని కొంతమంది చేసిన ఫిర్యాదు వలన తన ఇంటి నిర్మాణ పనులు మధ్యలో నిలిపివేయడం జరిగిందని సంబంధిత ధ్రువపత్రాలు అందించినందున ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొనసాగించేందుకు అనుమతించాలని విజ్ఞప్తి అందించారు. జనగామ మండలం గోపరాజుపల్లి కి చెందిన పిడుగు సిద్దిరాజు తాను నిరుపేదనని ప్రజా పాలన కార్యక్రమం కింద ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని తన దరఖాస్తును అందించారు. లింగాల గణపురం మండలం వడిచర్ల గ్రామానికి చెందిన సానికే చెన్నాలు తన దరఖాస్తు అందిస్తూ తనకు కెనరా బ్యాంకులో రూ.2.50 లక్షలు పంట రుణం ఉందని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డీఎస్ వెంకన్న, గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత గీత, బీడీ కార్మికులు మరియు ఇతర పింఛన్ దారుల కోసం పెన్షన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు భీమదేవరపల్లి ఎమ్మార్వో కార్యాలయాన్ని విహెచ్పిఎస్, ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు రూ.4,000 నుంచి రూ.6,000కు, ఇతరులకు రూ.2,000 నుంచి రూ.4,000కు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా పెన్షన్‌లు పెంచలేదని, దీనివల్ల నిత్యవసరాల ధరలు పెరిగిన నేపథ్యంలో పింఛన్ దారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పెండ్యాల కుమారస్వామి, తాళ్లపల్లి కుమార్, రంగు సంపత్, తాళ్లపల్లి అశోక్, దాసరి రాజు, గొల్లిన రాజయ్య, పెద్ది బిక్షపతి, సత్యం రాజు రెడ్డి, ప్రభుదాస్, ప్రవీణ్, రాములు, ఎల్లయ్య, పరశురాలు తదితరులు పాల్గొన్నారు.





# చేనేత కార్మికుల సమస్యలపై ధర్నా

**జనగామ, మన చౌరాస్తా :** చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తే నేత కార్మికులు సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ముందుగా సొసైటీ ఇన్‌చార్జి అధ్యక్షుడు గుర్రం నాగరాజు ఆధ్వర్యంలో జనగామ చౌరస్తా నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు అందరూ ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు రావాల్సిన పథకాలు అమల్లో జాప్యం జరుగుతోందన్నారు. చేనేత రుణమాఫీ గత సంవత్సరం ఆగస్టు 7 రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కూడా ఇప్పటి వరకు కూడా మాఫీ కాలేదన్నారు. వెంటనే మాఫీ చేయాలని, చేనేత భరోసా, చేనేత పెన్షన్లు, ప్రతి చేనేత కార్మికులకు స్టాండ్ మగ్గాలు , హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో చిదురాల గణేష్, ఎనగందుల కృష్ణ, జయ రాములు, బిట్ల శంకర్, బిర్రు ఇస్తారు, బిరు శ్రీరాములు, మోహన్ కృష్ణ, భార్గవ, కొండ మల్లికార్జున్, ఎనగందుల యాదగిరి, కూరపాటి శ్రీనివాస్, బేతి వెంకటేశ్వర్లు, మెరుగు వెంకన్న, తిరుమలేష్, బోడ రమేష్, మెరుగు ప్రసాద్ పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా అస్మిత కిక్ బాక్సింగ్ సిటీ లీగ్ పోటీలు వరంగల్ GWMC ఇండోర్ స్టేడియంలో జరిగాయి. ఇందులో మోడల్ స్కూల్ 7వ తరగతి విద్యార్థిని గొల్లెన శ్రీనిధి అండర్ - 15 కేటగిరిలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోటీదారులను ఎదుర్కొని గోల్డ్ మెడల్ సాధించింది. అదే సమయంలో సౌత్ ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ పోటీలో పాల్గొనేందుకు ఆమె ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రెహ్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు శ్రీనిధిని మరియు కోచ్ సాంబశివని అభినందించగా, విద్యార్థినితో పాటు ఆమె తల్లిదండ్రులు కూడా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.



# 22న పత్తి రైతుల సదస్సు

**వరంగల్, మన చౌరాస్తా :** పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించడం విదేశీల పత్తి దిగుమతితో రైతులకు తీరని హానికరమని తక్షణమే ఈ నోటిఫికేషన్ ను రద్దుచేసి, పత్తి రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ.12000 రూపాయలు ప్రకటించి ఎన్నికల హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వరంగల్ అబ్బనీకుంటలోని తెలంగాణ రైతు భవనంలోఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సమావేశం ఉపాధ్యక్షులు ఊరటి అంశాల్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశం సందర్భంగా ఈనెల22 న వరంగల్ తెలంగాణ రైతు భవన్ లో పత్తి రైతుల సదస్సు ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ తేదీ 22న వరంగల్ నగరంలోని అబ్బని కుంట తెలంగాణ రైతు భవన్ లో పత్తి రైతుల ఉమ్మడి జిల్లా సదస్సును పార్టీలకు అతీతంగా ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందని, ముఖ్య అతిథులుగా హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ గారు ముఖ్య అతిథులుగా ఈ సదస్సుకు హాజరు కావడం జరుగుతుంది ఉమ్మడి జిల్లా రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయవలసిందిగా రైతాంగానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్

జనగామ, మన చౌరాస్తా : జనగామ పట్టణ కేంద్రం ధర్మకంచలో సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం జనగామ పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్ మాట్లాడుతూ తెలంగాణలో ఏ పల్లెకు పోయినా ఎర్రజెండా చరిత్ర ఉంటుందన్నారు. వాస్తవ చరిత్రను నేటి యువత అధ్యయనం చేయాలన్నారు. ఆనాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే అన్నారు. కార్యక్రమం లో ఏళ్ళ క్రాంతి, ముదినేపల్లి నితిన్, శ్రవణ్ కుమార్, స్వామి, సాయి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు టీషర్టులు పంపిణీ

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఒకరికి రెండు టీషర్టులను పంపిణీ చేశారు. ఉదయం నుంచి గ్రామాలను శుభ్రంగా ఉంచుతూ, డ్రైనేజీలను శుభ్రపరుస్తూ ఎనలేని సేవలను అందిస్తున్న పారిశుద్ధ కార్మికుల శ్రమకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలను సుందరీకరంగా ఉంచడంలో వీరి కృషి ఎంత గొప్పదో ఇది తెలియజేస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ చైర్మన్ బంక చందు, చిత్తారి పద్మ, వల్లపూ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించండి

### కలెక్టర్‌కు ఎమ్మెల్యే పల్లా విజ్ఞాపన



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కలిసి నియోజకవర్గ సమస్యలపై విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రజల ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జనగామ పట్టణంలోని రైల్వే బ్రిడ్జిపై స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచేందుకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా బరియల్ గ్రౌండ్స్ కబ్రస్తాన్ నిర్వహణ చేపట్టాలన్నారు. వ్యవసాయ మార్కెట్ రోడ్డు కి దగ్గరగా వర్షపు నీరు వెళ్లే విధంగా రోడ్డు డ్యామ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. బాణాపురంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా డ్రైనేజీ తోపాటు ఇంటర్నల్ రోడ్స్ చేపట్టాలన్నారు. అలాగే సర్వేనెంబర్ 53/1లో ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటి నెంబర్లు కేటాయించాలని కోరారు. బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అదనంగా నిధులు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలలో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి అన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్స్ పంపిణీ కొరకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ డీఈవో జ్ఞానేశ్వర్ అవినీతిపై విచారణ చేయాలి

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ ఇన్‌చార్జి మాజీ డీఈవో జ్ఞానేశ్వర్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ సత్య శారదకు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్‌కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్ గడ్డం సుభద్రలు ఫిర్యాదు చేశారు. డి.ఎ. ఎరియర్స్, డీఎస్సీ పోస్టింగ్స్, ట్రాన్స్ఫర్లలో భారీ అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ఉపాధ్యాయుల వేధింపులు, కార్యాలయ సిబ్బందిపై బెదిరింపులపై ఎసిబి, ఇ.డి. విచారణ చేసి తక్షణమే ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో పని చేసిన కాలంలోనే లక్షల, రూపాయలు సంపాదించి అక్రమాస్తులు కూడబెట్టిన జ్ఞానేశ్వర్ ను ఉన్నతాధికారులు నిర్మల్ జిల్లాకు ఫైనాన్స్ అండ్‌అకౌంట్స్ ఆఫీసర్‌గా బదిలీ చేశారని, అక్కడ కూడా అవినీతి కొనసాగించే అవకాశం ఉందని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ ఉమ్మడి రంగల్ జిల్లా అధ్యక్షు అధ్యక్షురాలు గడ్డం సుభద్ర, వరంగల్ జిల్లా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్‌మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్లు అన్నారు.

## ఘనంగా మండల ఉత్తమ ఉపాధ్యాయ మహోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ ఎంపీడీవో సమావేశ మందిరంలో సోమవారం జనగామ మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల మహోత్సవం మండల విద్యాశాఖాధికారి గురిజాల శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో ఉప్పుగళ్ల సంపత్ ముఖ్య అతిథిగా, జనగామ జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మహిపాల్ పిఆర్టియు, చంద్రశేఖర రావు యూటిఎఫ్, షాడ రవి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, కొయ్యడ వేణుగోపాల్ పండిత పరిషత్, గంగిశెట్టి మనోజ్ కుమార్ తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నుంచి పాల్గొన్నారు. సమావేశంలో జనగామ మండలం నుంచి 25 మంది టీచర్లను సన్మానించారు. అలాగే జనగామ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మండల ఉపాధ్యాయులు 8 మందిని, 2025 విద్యా సంవత్సరంలో రిటైర్డ్ అయిన పది మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎంపీడీవో సంపత్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలన్నారు. మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో జనగామ మండల సంఘ బాధితులు బొగ్గారపు శ్రీనివాస్, మరియాల రమేష్, అప్సర్, రాజారెడ్డి, చొక్కాయ్య, శ్రీనివాసు పాల్గొన్నారు.





## ఐనపూర్ పాఠశాలలో మహిళా సంబరాలు

**కొమురవెల్లి, మన చౌరాస్తా:** మండలంలోని అయినాపూర్ ఉన్నత పాఠశాలలో మహిళా కాంగ్రెస్ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో పాఠశాల విద్యార్థినులకు సానిటరీ నాప్కిప్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముత్యం లక్ష్మీ మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిల్లలకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ కార్యదర్శి చెరుకు సుమలత, కవిత, దాసరి కళావతి, జనరల్ సెక్రెటరీ లక్ష్మి, మహిళా కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి వసంత, ఈగలక్ష్మి, శ్రీరాముల రజిత తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండలో జర్నలిస్టుల నిరసన

**హనుమకొండ, మన చౌరాస్తా :** టీయూడబ్ల్యూజే (హెచ్143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ సుబేదారి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (హెచ్143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ మాట్లాడుతూ రైతులు ఎదురుకుంటున్న యూరియా సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ఖమ్మం టీ న్యూస్ ప్రతినిధి సాంబశివరావు న్యూస్ కవరేజ్ చేయగా, పోలీసులు నిరంకుశంగా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే జర్నలిస్ట్ సాంబశివరావు పై పోలీసులు అక్రమ కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని లెనిన్ డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో జర్నలిస్టుల పై దాడులు,అక్రమ కేసులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. వెంటనే జర్నలిస్ట్ సాంబశివరావు పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం లో జిల్లా కమిటీ నాయకులు వేణు,రవికాంత్, సత్యనారాయణ, ఆదర్శ్, రాజేందర్, గొట్టె వెంకన్న,ప్రశాంత్, కృష్ణ, రఘు, సంజీవ్,రఘు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, మన చౌరాస్తా :** ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 60, జిడబ్ల్యూ ఎంసీ 21, విద్యా శాఖ 11, డిసిఓ సోషల్ వెల్ఫేర్ 9, గృహ నిర్మాణ శాఖ 7, ఇతర శాఖలకు సంబంధించిన 28 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.












# విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, పల్లకి ఊరేగింపులో పాల్గొన్న 300 మంది చిన్నారులకు సోమవారం ప్రశంసా పత్రాలు అందజేశారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్, నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బచ్చన్నపేట మండలంలోని వాణి హైస్కూల్, శ్రీ రామకృష్ణ హైస్కూల్, తుమ్మబలా హైస్కూల్, రామచంద్రపురం స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రశంసా పత్రాలు పొందిన వారిలో ఉన్నారు. కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులు, పిల్లలు,




తల్లిదండ్రులకు జనగామ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో జనగామ కమిటీ అధ్యక్షుడు శ్రీనాథ్ శ్రేష్ఠి, భువనగిరి, కమిటీల అధ్యక్షులు




దేవేందర్, లింగస్వామి, సూరజ్, మదర్, మణెమ్మ, అమృత శ్రీ పండు లావణ్య, మల్లేష్, సిద్దేశ్వర్, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడిగా ప్రదీప్



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు పెంట పూర్తి ప్రదీప్ రెడ్డి రెడ్డి జాగృతి సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి ఈ నియామకాన్ని ప్రకటించారు. సోమవారం ముల్కనూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా, మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి మాట్లాడుతూ "రెడ్ల సంక్షేమం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకత్వాన్ని పెంచడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడతాం. ప్రతి గ్రామంలో సంఘటితంగా పనిచేసే కమిటీలను ఏర్పాటు చేసి, విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలు, ప్రభుత్వానికి సమస్యల వినతి వంటి అంశాలపై దృష్టి పెట్టాలని" పిలుపునిచ్చారు. పెంటపూర్తి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ "సంఘం ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాను. ప్రతి గ్రామానికి వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తాను. విద్య, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి రంగాల్లో యువతకు సహాయపడే కార్యక్రమాలను చేపడతాను" అని తెలిపారు. సమావేశంలో మండల నాయకులు రణధీర్, రమణారెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంజనీర్స్ డే

నల్లగొండ, మన చౌరాస్తా : మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నల్లగొండ క్రెడయ్ చాప్టర్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ను సోమవారం సముద్రా ఇన్ రెస్టారెంట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బండారు ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీర్లు ఆనాటి నుంచి ఈనాటి వరకు నైపుణ్యంతో కట్టిన ప్రాజెక్టులు, భవనాలు నేటి తరానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయని, ప్రాజెక్టుల ద్వారా రైతులు ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే క్లిష్టమైన సమస్యలకు ఇంజనీర్లు ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొంటారని అన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు.



# రాజయ్య నోరు.. జాగ్రత్త!

- **జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** 'బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య నోరు జాగ్రత్త.. స్టే ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనుచిత వాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి..' అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం రఘునాథపల్లి మండలం కుర్చపల్లికి వచ్చిన రాజయ్యను అడ్డుకునేందుకు నిరసన సభ నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకొని నిరసన సభను త్వరగా ముగించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాజయ్య నీతీరు మార్చుకొని కడియం శ్రీహరి మీద చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే మంచిది లేకుంటే అడుగడుగునా నిన్ను అడ్డుకుంటామని హెచ్చరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజి, ఉపాధ్యక్షుడు లింగాల చందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొల్లం అజయ్ పాల్గొన్నారు.



# పంట పొలాల పరిశీలన

**కొమురవెల్లి, మన చౌరస్తా:** తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, తోర్నాల శాస్త్రవేత్తల సంతోష్ బృందం పొట్ట దశలో ఉన్న వరి పంటను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కిష్టంపేట, ముస్త్యాల, లద్నూర్ గ్రామాల్లో రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏడీఏ రాధిక, డాక్టర్ పల్లవి, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సరిత, మండల వ్యవసాయ అధికారులు వెంకట రామమ్మ, భోగేశ్వర్, వ్యవసాయ విస్తరణ అధికారులు భాస్కర్ రెడ్డి, అనూష రైతులు పాల్గొన్నారు.